చావుమీదకుతెచ్చిన పెళ్లి..

- రిటైర్డ్ బ్యాంక్ ఉద్యోగి హత్య కేసు చేధించిన పోలీసులు
- నిందితుడు జక్కుల శ్రీనివాసరావు అరెస్ట్
- నాలుగున్నర తులాల బంగారు ఆభరణాలు, సెల్‌ఫోన్ స్వాధీనం
- వివరాలు వెల్లడించిన వరంగల్ ఏసీపీ నందిరాంనాయక్
- బంగారం, నగల కోసమే దారుణం

05

అక్షర దర్బార్

www.aksharadarbar.com

voice of the people

వెల ₹5

శనివారం 07, డిసెంబర్ 2024 | సంపుటి :02 | సంచిక :259 | పేజీలు :06

శంకర్ వ్యాఖ్యలపై
వెలమల నిరసన

భూపాలపల్లిలో ఎమ్మెల్యే వీర్లపల్లి దిష్టిబొమ్మ దహనం

03

- దాడులు.. ప్రతిదాడులతో దద్దరిల్లుతున్న దండకారణ్యం
- ఇన్‌ఫార్మర్లపై విరుచుకుపడుతున్న మావోయిస్టులు
- వాజేడులో గతనెల ఇద్దరు ఆదివాసీలు..

ఆపరేషన్ కగార్‌ను తిప్పికొట్టేందుకు గెరిల్లా యుద్ధానికి సిద్ధమైన మావోయిస్ట్ పార్టీ.. ముందుగా ఇన్‌ఫార్మర్ వ్యవస్థపై గురిపెట్టినట్లు తెలుస్తోంది. తమ సమాచారం పోలీసులకు చేరవేస్తున్న ఇన్‌ఫార్మర్లను సమూలంగా అడ్డు తొలగించుకునేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగానే ఇటీవల వరుస హత్యలకు పాల్పడుతూ ఉనికి చాటుకునే ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది. గతనెల ములుగు జిల్లా వాజేడులో ఇద్దరు ఆదివాసీలను ఇన్‌ఫార్మర్ నెపంతో మావోయిస్టులు దారుణంగా నరికి చంపిన సంగతి మరవక ముందే.. తాజాగా తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దు బీజాపూర్ జిల్లాలో అంగన్‌వాడీ వర్కర్‌ను హత్య చేయడం కలకలం రేపుతోంది. నెల రోజుల వ్యవధిలోనే ముగ్గురిని మట్టుబెట్టడంతో ఏజెన్సీ ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. వాజేడు ఘటనకు చల్పాక భారీ ఎన్‌కౌంటర్‌తో పోలీసులు ప్రతీకారం తీర్చుకోగా, తగ్గేదేలే అన్నట్లు ఇన్‌ఫార్మర్లపైకి మావోయిస్టులు విరుచుకుపడుతుండటం గమనార్హం. ఈక్రమంలోనే మావోయిస్టులు వర్సెస్ భద్రతా బలగాల మధ్య దాడులు.. ప్రతిదాడులతో రెండు రాష్ట్రాల సరిహద్దులో యుద్ధవాతావరణం నెలకొంది. ఏ క్షణం ఏం జరుగుతుందో అన్న ఆందోళన కొనసాగుతోంది.

- అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి

02

తగ్గేదేలే..

మావోయిస్టులు వర్సెస్ భద్రతా బలగాలు

- తాజాగా బీజాపూర్ జిల్లాలో అంగన్‌వాడీ వర్కర్ దారుణ హత్య
- చల్పాక అడవుల్లో ఏడుగురు మావోల ఎన్‌కౌంటర్
- ఏజెన్సీలో పోలీసుల విస్తృత తనిఖీలు..
- సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని టార్గెట్లకు హెచ్చరికలు
- తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ సరిహద్దులో హైటెన్షన్
- రేపటితో ముగియనున్న పీఎల్‌జీఏ వారోత్సవాలు

ఓరుగల్లుపై ప్రత్యేక దృష్టి..

- సీఎం ఆశించిన విధంగా అభివృద్ధి జరగాలి
- ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు
- కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ సందర్శన
- అభివృద్ధి పనులపై అధికారులకు దిశానిర్దేశం

05



జల సమాధి..

- యాదాద్రి జిల్లాలో ఘోర ప్రమాదం
- కారు చెరువులోకి దూసుకెళ్లి ఐదుగురి మృతి
- మద్యం మత్తులోనే దారుణం

03

అక్రమ సంపాదనకు కాదేది అనర్హం అన్నట్లుగా కాటారం మండలంలో కొందరు వ్యక్తులు రాజ్యమేలుతున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని గంగారం ఎక్స్ రోడ్డు వద్ద కొందరు బెల్ట్ షాపు నిర్వాహకులు బొగ్గు లారీల డ్రైవర్ల నుండీ అక్రమంగా డీజిల్‌ను కొనుగోలు చేసి అక్రమార్జనకు పూనుకున్నారు. సదరు దుకాణాదారులు డ్రైవర్లను మద్యానికి బానిసగా చేసి జీతంగా పనిచేస్తే మీకేం వస్తుందని మీ లారీల డీజిల్ సగం రేటుకు అమ్మండని, మీ మందు ఖాతాలు తీరిపోతాయని నమ్మించి దందాను ప్రోత్సహించిన తీరు ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది.

–అక్షర దర్బార్, కాటారం



04

రూ.కోటి డీజిల్ మాఫియా!

- లారీ డ్రైవర్లను మచ్చిక చేసుకుని సగం రేటుకే డీజిల్ కొనుగోలు
- సుమారు రూ.కోటి మేర డీజిల్ అక్రమ వ్యాపారం
- ఎక్స్ రోడ్డు కేంద్రంగా బెల్ట్ షాపుల నిర్వాహకుల నిర్వాకం
- పోలీసులకు ఫిర్యాదు చేసిన ట్రాన్స్ పోర్టు ఓనర్లు

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

తగ్గేదే లే..!

మావోయిస్టులు వర్సెస్ భద్రతా బలగాలు

- దాడులు.. ప్రతిదాడులతో దద్దరిల్లుతున్న దండకారణ్యం
- ఇన్ఫార్మర్లపై విరుచుకుపడుతున్న మావోయిస్టులు
- వాజేడులో గతనెల ఇద్దరు ఆదివాసీలు..
- తాజాగా బీజాపూర్ జిల్లాలో అంగన్‌వాడీ వర్కర్ దారుణ హత్య
- చల్పాక అడవుల్లో ఏడుగురు మావోయిస్టుల ఎన్‌కౌంటర్
- ఏజెన్సీలో పోలీసుల విస్తృత తనిఖీలు..
- సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని టార్గెట్లకు హెచ్చరికలు
- తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ సరిహద్దులో హైటెన్షన్
- రేపటితో ముగియనున్న పీఎల్‌జీఏ వారోత్సవాలు

అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి: ఆపరేషన్ కగార్‌ను తిప్పికొట్టేందుకు గెరిల్లా యుద్ధానికి సిద్ధమైన మావోయిస్ట్ పార్టీ.. ముందుగా ఇన్‌ఫార్మర్ వ్యవస్థపై గురిపెట్టినట్లు తెలుస్తోంది. తమ సమాచారం పోలీసులకు చేరవేస్తున్న ఇన్‌ఫార్మర్లను సమూలంగా అడ్డు తొలగించుకునేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగానే ఇటీవల వరుస హత్యలకు పాల్పడుతూ ఉనికి చాటుకునే ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది. గతనెల ములుగు జిల్లా వాజేడులో ఇద్దరు ఆదివాసీలను ఇన్‌ఫార్మర్ నెపంతో మావోయిస్టులు దారుణంగా నరికి చంపిన సంగతి మరవక ముందే.. తాజాగా తెలంగాణ–ఛత్తీస్‌గఢ్ సరిహద్దు బీజాపూర్ జిల్లాలో అంగన్‌వాడీ వర్కర్‌ను హత్య చేయడం కలకలం రేపుతోంది. నెల రోజుల వ్యవధిలోనే ముగ్గురిని మట్టు బెట్టడంతో ఏజెన్సీ ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. వాజేడు ఘటనకు చల్పాక భారీ ఎన్‌కౌంటర్‌తో పోలీసులు ప్రతీకారం తీర్చుకోగా, తగ్గేదేలే అన్నట్లు ఇన్‌ఫార్మర్లపైకి మావోయిస్టులు విరుచుకుపడుతుండటం గమనార్హం. ఈక్రమంలోనే మావోయిస్టులు వర్సెస్ భద్రతా బలగాల మధ్య దాడులు.. ప్రతిదాడులతో రెండు రాష్ట్రాల సరిహద్దులో యుద్ధవాతావరణం నెలకొంది. ఏ క్షణం ఏం జరుగుతుందో అన్న ఆందోళన కొనసాగుతోంది.

అన్నదమ్ములపై ప్రతీకారం..

గతనెల 22న ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌కు కూతవేటు దూరంలో ఉన్న పెనుగోలు కాలనీ (బాలలక్ష్మీపురం) గ్రామంలో ఇన్‌ఫార్మర్ నెపంతో మావోయిస్టులు ఇద్దరిని హతమార్చడం కలకలంరేపింది. పంచాయతీ కార్యదర్శి ఉయిక రమేశ్‌తోపాటు ఉయిక అర్జున్‌ను నిద్రలో నుంచి లేపి గొడ్డళ్లతో దాడి చేశారు. వరుసకు అన్నదమ్ములైన రమేశ్, అర్జున్‌ను మావోయిస్టులు హతమార్చడంతో పెనుగోలు కాలనీ గ్రామస్థులతో పాటు మండలవాసులు ఉలిక్కిపడ్డారు. తమ కదలికలను ఎప్పటికప్పుడు పోలీసులకు చేరవేస్తున్నారని, ఈ విషయమై పలుమార్లు హెచ్చరించినా తీరు మార్చుకోకపోవడంతో హతమార్చినట్టు భారత కమ్యూనిస్ట్ పార్టీ (మావోయిస్టు) వెంకటాపురం–వాజేడు ఏరియా కమిటీ కార్యదర్శి శాంత పేరిట ఘటనా స్థలంలో లేఖలు వదిలివెళ్లారు. రమేశ్, అర్జున్ హత్యలను ఖండిస్తూ జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన కార్యదర్శులు, ఎంపీవోలు, స్థానిక అధికారులు గిరిజన సంఘాల నాయకులు మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు.

అంగన్వాడీ వర్కర్ హత్య

పోలీస్ ఇన్‌ఫార్మర్ నెపంతో అంగన్వాడీ టీచర్‌ను మావోయిస్టులు దారుణంగా హత్యచేశారు. ఈ ఘటన ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా పోలీస్ స్టేషన్ పరిధిలోని తిమ్మాపూర్ గ్రామంలో జరిగింది. అంగన్వాడీ టీచర్ లక్ష్మిని మావోయిస్టులు శుక్రవారంరాత్రి 8 గంటల సమయంలో ఇంటి నుంచి బయటకి తీసుకెళ్లారు. అడ్డుకున్న ఆమె కొడుకుపై దాడిచేసి అతడి కళ్లెదుటే హత్యచేశారు. పోలీస్ ఇన్ ఫార్మర్‌గా వ్యవహరిస్తున్నదని అంగన్వాడీ టీచర్ లక్ష్మిని మావోయిస్టులు చంపినట్లుగా సమాచారం. పద్ధతి మార్చుకోవాలంటూ మావోయిస్టులు గతంలో ఆమెను రెండుసార్లు బెదిరించి వదిలేసినట్లు తెలుస్తోంది. కాగా, బీజాపూర్ సీఆర్పీఎఫ్ క్యాంప్‌కు కిలోమీటర్ దూరంలోనే అంగన్‌వాడీ టీచర్ హత్య జరగడం ప్రజలను భయాందోళనకు గురి చేసింది.

గస్తీ ముమ్మరం

డిసెంబర్ రెండో తేదీ నుంచి ఎనిమిది వరకు మావోయిస్టు పీఎల్‌జీఏ వారోత్సవాల నేపథ్యంలో పోలీసుల అలర్ట్ అయ్యారు. ఉనికి కోసం మావోయిస్టులు దాడులకు పాల్పడే అవకాశం ఉందని భద్రత బలగాలు గస్తీ ముమ్మరం చేశాయి. భూపాలపల్లి జిల్లాలోని మహదేవపూర్, మహా ముత్తారం, పలిమెల, కాటారం, మల్హర్ మండలాలతో పాటు ములుగు జిల్లా వెంకటాపురం, వాజేడు, ఏటూరునాగారం, కన్నాయిగూడెం, మానుకోట జిల్లా కొత్తగూడ, గంగారం మండలాల్లో పోలీసులు సోదాలు ముమ్మరంగా చేస్తున్నారు. నిత్యం వాహనాలను తనిఖీ చేస్తున్నారు. అనుమానితులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. గ్రామాల్లో పర్యటించి మావోయిస్టులకు సహకరించకుండా స్థానికులకు అవగాహన కల్పిస్తున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నారు. హిట్‌లిస్టులో ఉన్న వారికి హెచ్చరికలు జారీ చేశారు. హిట్ లిస్టులో ఉన్న నేతలు అనుమతి లేనిదే రావొద్దన్న సూచించారు. ఓవైపు మావోయిస్టుల వారోత్సవాలు .. మరోవైపు పోలీసులు తనిఖీలతో గ్రామాల్లో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

ర్యాలీలో పాల్గొన్న హిందూ ధర్మ పరిరక్షణ సమితి సభ్యులు

బంగ్లాదేశ్ హిందువులకు సంఘీభావ ర్యాలీ..

అక్షర దర్బార్, పరకాల : బంగ్లాదేశ్ హిందువులకు సంఘీభావంగా హిందూ ధర్మ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో శనివారం పరకాల పట్టణంలోని అంబేద్కర్ కూడలి నుండి శాంతియుత ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీకి భారీగా భారతీయ జనతా పార్టీ, ఆర్ఎస్ఎస్, హిందూ బంధువులందరూ పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బంగ్లాదేశ్ హిందువులను కించపరుస్తూ ధన,మాన ప్రాణాలు తీస్తున్న వారిపై అంతర్జాతీయ సంస్థలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హిందూ ధర్మ పరిరక్షణ సమితి సభ్యులు డాక్టర్ నాగ బండి విద్యాసాగర్, గండ్ర శ్రీనివాస్ రెడ్డి, పల్నాటి సతీష్, బిజెపి నాయకులు ఎర్రం రామన్న, బెజ్జంకి పూర్ణ చారి, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, సంఘ పురుషోత్తం, గోపీనాథ్, కుక్కల విజయ్ కుమార్ , అఖిల్ , యుగేంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.

తాటి చెట్టు పైనుండి పడి గీతా కార్మికుడు మృతి

అక్షర దర్బార్,తొర్రూరు : మండలంలోని నాంచారి మదూరు గ్రామానికి చెందిన కల్లు గీత కార్మికుడు కేశగాని వీరయ్య గౌడ్ కల్లు గీత వృత్తిలో భాగంగా శుక్రవారం సాయంత్రం ప్రమాదవశాత్తు తాటి చెట్టు పైనుండి జారీ పడడంతో తీవ్ర గాయాలు కాగా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందారు. మృతుడికి భార్య కనకతారతో పాటు కుమారులు సోమేశ్, మహేష్ ఉన్నారు. మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కల్లుగీ త కార్మిక సంఘం మండల అధ్యక్షుడు మధు గౌడ్ కోరారు.

మృతి చెందిన వీరయ్య

చెరువులోకి దూసుకెళ్లిన కారు

యాదాద్రి జిల్లాలో ఘోర ప్రమాదం

- స్పాట్ లోనే ఐదుగురు మృతి
- మద్యం మత్తులోనే దారుణం

అక్షరదర్బార్, యాదాద్రి : యాదాద్రి భువనగిరి జిల్లాలో శనివారం తెల్లవారుజామున ఘోర ప్రమాదం జరిగింది. భూదాన్ పోచంపల్లి మండలం జలాల్‌పూర్ పరిధిలో అదుపుతప్పి చెరువులోకి కారు దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ఐదుగురు యువకులు అక్కడికక్కడే మృతిచెందారు. ప్రమాద సమయంలో కారులో ఆరుగురు యువకులు ఉండగా.. మణికంఠ అనే వ్యక్తి సురక్షితంగా ప్రాణాలతో బయటపడ్డారు. యువకులంతా హైదరాబాద్ హయత్‌నగర్‌కు చెందిన హర్ష, దినేశ్, వంశీ, బాలు, వినయ్‌లుగా పోలీసులు గుర్తించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. మద్యం మత్తే ఈ ప్రమాదానికి కారణమని భావిస్తున్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

అక్షర దర్బార్, రేగొండ/టేకుమట్ల/చిట్యాల/భూపాలపల్లి: ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా శనివారం భూపాలపల్లి నియోజకవర్గం కొత్తపల్లిగోరి, టేకుమట్ల చిట్యాల మండల కేంద్రాల్లోని బస్టాండ్ సెంటర్ల లో నిర్వహించిన కార్యక్రమాల్లో డీసీసీ అధ్యక్షుడు, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డితో కలిసి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కొత్త మండలాలైన కొత్తపల్లి గోరి, టేకుమట్ల మండలాలకు ఎమ్మార్వో, ఎంపీడీవో నూతన భవనాల నిర్మాణ పనులకు రూ. 6 కోట్లతో శంకుస్థాపన చేశామని, త్వరలోనే సులేమాన్ గోరి, ఇతర భూములకు భూమాత పోర్టల్ ద్వారా పట్టాలు అందిస్తామని తెలిపారు. నిరు పేదలకు ఇందిరమ్మ ఇళ్లను ఇస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కొరకు పైరవీలు చేసే వారిని నమ్మవద్దని, నిజమైన పేదలకే ఇళ్లను ఇస్తామని చెప్పారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల సర్వే

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ శనివారం ఐడిఓసి సమావేశపు హాలులో ఇందిరమ్మ మొబైల్ యాప్ వినియోగం, సర్వే విధానంపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా లబ్ధిదారుల వివరాలు నిష్పక్షపాతంగా నమోదు చేయాలని సూచించారు. అర్హులైన లబ్ధిదారుల గుర్తింపు కోసం ప్రభుత్వం రూపొందించిన ఇందిరమ్మ ఇళ్ల సర్వే మొబైల్ యాప్ ద్వారా సర్వే నిర్వహించాల్సిన విధానంపై మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలు, ఎంపీవోలు, కార్యదర్శులు సమగ్ర అవగాహన కలిగి ఉండాలని సూచించారు. సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, డిపిఓ నారాయణ రావు, ఆర్డిఓ మంగిలాల్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్ శర్మ

మృతుడి కుటుంబానికి రూ.50వేలు ఆర్థిక సాయం అందజేత

ఆర్థిక సాయం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

అక్షర దర్బార్, దుగ్గొండి: దుగ్గొండి మండలం రేకంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువజన నాయకుడు కొలుగూరి సుమంత్ తండ్రి కొలుగూరి శ్రీనివాస్ మృతి చెందాడు. కాగా, మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ నాయకులు మృతుడి కుటుంబాన్ని పరామర్శించి, రూ. 50వేలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్ రెడ్డి. మార్కెట్ కమిటీ డైరెక్టర్ దంజ్య నాయక్, కాంగ్రెస్ పార్టీ దుగ్గొండి మండల అధ్యక్షుడు ఎర్రల్ల బాబు దుగ్గొండి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నూరి కిరణ్ రెడ్డి మండల యూత్ అధ్యక్షులు కొత్తకొండ రవి వర్మ. బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాగం శివాజీ, మండల నాయకులు మట్ట రాజు, బండారి ప్రకాష్ ,కొలుగూరి కరుణాకర్ గోవింద మురారి, మట్ట రమేష్ తిరుపతి నాయక్, ప్రసాద్ ,కోతి మమత, సారయ్య, ప్రదీప్ ఇలాగే పాటు మండల యూత్ నాయకులు పాల్గొన్నారు

బస్సులో పోయిన రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్

పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితుడు

అక్షర దర్బార్, పరకాల : పరకాల మండలం కామరెడ్డిపల్లి గ్రామానికి చెందిన చిర్ర సారంగపాణి తన డాక్యుమెంట్ హనుమకొండ నుండి పరకాలకు వస్తుండగా సోమవారం బస్సులో మర్చిపోయినట్లు తెలిపారు. దీనిపై పరకాల పోలీసులకు శనివారం ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. దీనిపై పరకాల స్టేషన్లో ఫిర్యాదు చేసి తనకు డాక్యుమెంట్ ఇప్పించాల్సిందిగా కోరారు.

బిట్స్ లో వారం రోజులపాటు ఎఫ్డీపీ

అక్షర దర్బార్,నర్సంపేట: నర్సంపేట బిట్స్ కాలేజీలో "కీ టెక్నాలజీస్ ఎనేబ్లింగ్ 5జీ" అనే అంశంపై ఏఐసీటీఈ స్పాన్సర్డ్ అటల్ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (ఎఫ్‌డీపీ) ఈనెల 9 నుండి 14 వరకు జరుగుతుందని బాలాజీ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ రెడ్డి శనివారం తెలిపారు. బిట్స్ లో జరిగిన విలేకరుల సమావేశంలో రాజేంద్రప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.. జాతీయ స్థాయిలో నిర్వహించనున్న కార్యక్రమానికి దేశవ్యాప్తంగా వివిధ కళాశాలల నుండి 150 మంది ఫ్యాకల్టీ సభ్యులు తమ పేర్లను నమోదు చేసుకున్నారని తెలిపారు. 5జీ టెక్నాలజీని అధ్యయనం చేసేందుకు, అవగాహన పెంపొందించుకునేందుకు ఈ ఎఫ్‌డీపీ ఫ్యాకల్టీకి గొప్ప వేదికగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో బాలాజీ విద్యాసంస్థల సెక్రెటరీ జి రాజేశ్వర్ రెడ్డి, ప్రిన్సిపల్ హరిహర,అకాడమీ కోఆర్డినేటర్ డాక్టర్ వి. నారాయణ, ఏఓ ఎస్ సురేష్, వివిధ విభాగాధిపతులు తదితరులు పాల్గొన్నారు

పోస్టర్ ను ఆవిష్కరిస్తున్న కళాశాల సిబ్బంది

రైస్ మిల్ పై చర్యలు తీసుకోవాలి

జాయింట్ కలెక్టర్ కు సీపీఎం ఫిర్యాదు

అక్షర దర్బార్,శాయంపేట : మండలంలోని గట్లకానిపర్తి గ్రామంలో ఉన్న లక్ష్మీ నరసింహ రైస్ మిల్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు డి.తిరుపతి జాయింట్ కలెక్టర్ ఏ.వెంకట్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. గతంలో రబీ సీజన్ లో సీఎంఆర్, ఎగగొట్టడం, 75 ఏసీకే లకు అగ్రిమెంటు చేసుకొని 40 లక్షల డిపాజిట్ చేసి మిగతా 35 లక్షలను చెల్లించని రైస్ మిల్ కు ఎక్కువ ధాన్యాన్ని అందించడం వలన 40 ఏసీకే పూర్తయినక ఓ పి ఎం ఎస్ ఎస్ ఎంటర్ కాకపోవడంతో రైతులకు డబ్బులు అందడం లేదని, ప్రభుత్వం ధాన్యం అందించిన రైతులకు 48 గంటల్లోపు డబ్బులు జమ చేయాలని, ఆదేశించిన అమలు కావడం లేదని, ధాన్యం దిగుమతి కోసం రైతులు రోజుల తరబడి ఎదురు చూస్తున్నారని, తరుగు పేరుతో ధాన్యాన్ని తీసుకుంటున్నారని, సిఎంఆర్ ఎగొట్టిన మిల్లులకు ధాన్యం ఇవ్వద్దని ఆదేశాలున్న ప్రభుత్వ అధికారులు మాత్రం అవేమీ పట్టించుకోకుండా ధాన్యం సేకరణకు అవకాశం ఇచ్చారని, దీనిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు.

పరకాల ఏసీపీగా సతీష్ బాబు

అక్షరదర్బార్, పరకాల: పరకాల ఏసీపీగా సతీష్ బాబు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇన్నాళ్లు పరకాల ఏసీపీగా పని చేసిన కిషోర్ కుమార్ హైదరాబాద్ కు బదిలీ అయ్యారు. సతీష్ బాబు ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలకు సుపరిచితులు. ములుగు జిల్లాలో మంగపేట, వెంకటాపురం పోలీస్ స్టేషన్లలో సబ్ ఇన్స్పెక్టర్ గా పనిచేసిన ఆయన వివిధ పోలీసు సబ్ డివిజన్లలో ఎస్సై, ఇన్ స్పెక్టర్ గా, పదోన్నతి అనంతరం మామునూరు ఏసీపీగా విధులు నిర్వహించారు. పరకాల ఏసీపీగా బాధ్యతలు చేపట్టిన సతీష్ బాబుకు పలువురు పోలీస్ అధికారులు శుభాకాంక్షలు తెలిపారు.

ఎమ్మెల్యే శంకర్ వ్యాఖ్యలపై వెలమల నిరసన

- భూపాలపల్లిలో ఎమ్మెల్యే వీర్లపల్లి దిష్టిబొమ్మ దహనం

అక్షరదర్బార్, వరంగల్: వెలమ సామాజిక వర్గం పట్ల షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ ఉమ్మడి వరంగల్ జిల్లాలో వెలమ కులస్తులు శనివారం ఆందోళన నిర్వహించారు. షాద్ నగర్ ఎమ్మెల్యే శంకర్ వెలమ సామాజిక వర్గాన్ని అసభ్య పదజాలంతో దూషిస్తూ వెలమ కులస్తుల అంతు చూస్తామని పేర్కొనటాన్ని తీవ్రంగా ఖండించారు. జిల్లా కేంద్రాల్లో ధర్నా, రాస్తారోకో జరిపారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలో పద్మనాయక వెలమ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించి షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. సంఘం భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు బెల్లంకొండ మనోహర్ రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి జనగాం కరుణాకర్ రావు, కోశాధికారి బొంపల్లి గోవర్ధన్ రావు, ఉపాధ్యక్షులు పుల్లూరి బాపురావు, నవీన్ రావు తదితరులు పాల్గొన్నారు. శంకర్ అహంకార పూరితంగా ఒక సామాజిక వర్గంపై అనుచిత వ్యాఖ్యలు, బెదిరింపులు చేయటం ఏమాత్రం ఉపేక్షించదగినది కాదని పేర్కొన్నారు. ఎమ్మెల్యే శంకర్ వ్యాఖ్యలు వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, ఎమ్మెల్యే శంకర్ బాధ్యత రహితమైన వ్యాఖ్యలపై విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని భూపాలపల్లి పోలీసు ఇన్ స్పెక్టర్ కు ఫిర్యాదు అందచేశారు. హనుమకొండ కేయూ ఎస్డీఎల్సీఈ వద్ద వెలమ కులస్తుల ఆందోళనతో కొద్దిసేపు ట్రాఫిక్ స్తంభించింది.

ఎమ్మెల్యే శంకర్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న వెలమ కులస్తులు

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

రూ.కోటి డీజిల్ మాఫియా..!

- లారీ డ్రైవర్లను మచ్చిక చేసుకుని సగం రేటుకే డీజిల్ కొనుగోలు
- సుమారు రూ.కోటి మేర డీజిల్ అక్రమ వ్యాపారం
- ఎక్స్ రోడ్డు కేంద్రంగా బెల్ట్ షాపుల నిర్వాహకుల నిర్వాకం
- పోలీసులకు ఫిర్యాదు చేసిన ట్రాన్స్ పోర్టు ఓనర్లు

అక్షర దర్బార్, కాటారం : అక్రమ సంపాదనకు కాదేది అనర్హం అన్నట్లుగా కాటారం మండలంలో కొందరు వ్యక్తులు రాజ్యమేలుతున్నారు. కష్టపడి పనిచేస్తే ఏమొస్తుందని వక్రమార్గంలో ఆలోచిస్తూ ఈజీ మనీకై అలవాటుపడుతుండగా మమ్మల్నీ ఎవరేం చేయలేరనే ధీమాతో అక్రమాలకు తెగపడుతున్నారు. బాజాప్తా అర్ధరాత్రుల్లు తమ షాపులను తెరుచుకుని యథేచ్ఛగా లిక్కర్, ఫుడ్ బిజినెస్ తో పాటు కొత్త దందాకు తెరలేపిన తీరు ఔరా అనిపిస్తున్నది. అయితే ఆ దందాలను కట్టడీ చేయాల్సిన అధికారులు మాత్రం తమకేం తెలియదన్నట్లుగా నటిస్తుండడంతో కొందరు వ్యక్తులు వినూత్న దందాలకు తెరలేపుతుండడం గమనార్హం. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని గంగారం ఎక్స్ రోడ్డు వద్ద కొందరు బెల్ట్ షాపు నిర్వాహకులు బొగ్గు లారీల డ్రైవర్ల నుండీ అక్రమంగా డీజిల్ ను కొనుగోలు చేసి అక్రమార్జనకు పూనుకున్నారు. సదరు దుకాణాదారులు డ్రైవర్లను మద్యానికి బానిసగా చేసి జీతంగా పనిచేస్తే మీకేం వస్తుందని మీ లారీల డీజిల్ సగం రేటుకు అమ్మండని, మీ మందు ఖాతాలు తీరిపోతాయని నమ్మించి దందాను ప్రోత్సహించిన తీరు ప్రస్తుతం హాట్ టాపిక్ గా మారింది.

- రూ.కోటి మేర డీజిల్ మాఫియా

గత కొన్నేళ్లుగా తాడిచర్ల టూ జెన్కో కు బొగ్గుని భూపాలపల్లికి చెందిన ఆయా ట్రాన్స్పోర్టు కాంట్రాక్టర్లు తమ లారీల ద్వారా బొగ్గుని తరలిస్తున్నారు. అయితే ఒక్కో కాంట్రాక్టర్ కు సుమారు 30 నుండీ 40 లారీలు ఉండగా వారికి నమ్మకమున్న వ్యక్తులను డ్రైవర్లుగా పెట్టుకుని లారీలను నడిపించుకుంటున్నారు. అయితే గంగారం ఎక్స్ రోడ్డు వద్ద కొందరు వ్యక్తులు బెల్ట్ దుకాణాలు నడిపిస్తుండగా లారీ డ్రైవర్లు ఆ దుకాణాల వద్ద ఆపుకొని మద్యం సేవిస్తుంటారు. ఈ క్రమంలో లారీ డ్రైవర్లను మచ్చిక చేసుకున్న సదరు బెల్ట్ షాపు నిర్వాహకులు మీ లారీల్లోని డీజిల్ ను మేం కొనుగోలు చేస్తామంటూ నమ్మించి డీజిల్ దందాకు తెరలేపారు. ఈ క్రమంలో మద్యానికి బానిసైన లారీ డ్రైవర్లు సరే అనగా వారు నడుపుతున్న ఒక్కో లారీ నుంచి సుమారు 20 లీటర్ల చొప్పున బెల్ట్ షాపు నిర్వాహకులకు డీజిల్ ను సగం రేటుకే అమ్ముకుని కొన్నేళ్లుగా అక్కడే మద్యం సేవిస్తూ జల్సాలు చేసినట్లుగా సమాచారం. ఇలా ఆయా కాంట్రాక్టర్లకు చెందిన సుమారు 60 లారీ డ్రైవర్లు లారీకో 20 లీటర్ల చొప్పున బెల్ట్ షాపుల నిర్వాహకులకు సగం రేటుకే డీజిల్ ను అమ్ముకుంటూ ఫ్రాడింగ్ కు పాల్పడ్డారు. అయితే తరుచూ డీజిల్ అయిపోయిందంటూ డ్రైవర్లూ లారీ ఓనర్లను అడుగుతుండడంతో అనుమానం వచ్చిన ఓనర్లు తమదైన రీతిలో కొందరి డ్రైవర్లని అడగ్గా అసలు విషయం బయటికి పొక్కింది. దీంతో గంగారం ఎక్స్ రోడ్డులోని కొందరి బెల్ట్ షాపు నిర్వాహకుల ప్రోత్బలంతోనే తామీ దందాలో భాగమయ్యామని మమ్మల్నీ క్షమించండంటూ వేడుకున్నట్లుగా తెలుస్తోంది.

- డీజిల్ దందాపై పోలీసులకు ఫిర్యాదు

గంగారం ఎక్స్ రోడ్డు కేంద్రంగా బెల్ట్ షాపులని నడిపిస్తున్న కొందరు వ్యక్తులపై భూపాలపల్లి కి చెందిన బొగ్గు లారీల కాంట్రాక్టర్లు కాటారం పోలిస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు సమాచారం.గత కొన్నేళ్లుగా తమ డ్రైవర్లను మచ్చిక చేసుకున్న కొందరు బెల్ట్ షాపు వ్యక్తులు ఈ దందాకు తెరలేపారని ఈ నేపథ్యంలో తమకు రూ.కోటి మేర నష్టం వాటిల్లినట్లుగా ఆధారాలతో సహా ఫిర్యాదు చేసినట్లుగా తెలుస్తోంది.ఈ క్రమంలో కాటారం పోలీసులు డీజిల్ దందా వ్యవహారంలో కీలకమైన వ్యక్తులని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు వినికిడి.ఏదేమైన డబ్బు సంపాదించడానికి వక్రమార్గంలో వినూత్న దందాలకు దిగుతున్న వ్యక్తులపై ఎప్పటికప్పుడూ ఫోకస్ పెట్టి కట్టడి చేయాల్సిన అవసరం సంబంధిత అధికారులకు ఎంతైనా ఉందంటూ పలువురు అభిప్రాయపడుతున్నారు.

కొయ్యూర్ లో బొగ్గు లారీల పంచాయితీ!

- కాంట్రాక్టర్లు,లోకల్ లారీ ఓనర్స్ భేటీ
- కొయ్యూర్ పోలీస్ స్టేషన్ లో సయోక్తికై చర్చలు

అక్షర దర్బార్, కాటారం : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలంలోని తాడిచర్ల టూ భూపాలపల్లి జెన్కో వరకు నడుస్తున్న బొగ్గు రవాణా బంద్ అయ్యింది. గత రెండు రోజులుగా మల్హర్ మండలానికి చెందిన లోకల్ లారీ ఓనర్లంతా సమ్మెకు దిగగా కాంట్రాక్టర్లకు చెందిన లారీలను అడ్డుకోవడంతో బొగ్గు రవాణా పూర్తిగా నిలిచిపోయిన విషయం తెలిసిందే. తమకు న్యాయమైన రేటు కట్టించేంత వరకు కాంట్రాక్టర్ల లారీలు నడిచేది లేదని లోకల్ లారీల ఓనర్లు భీష్మించుకున్నారు. ఈ క్రమంలో లారీ ఓనర్లంతా ఏకమై లారీలను అడ్డుకుంటుండగా బొగ్గు రవాణా నిలిచిపోవడంతో లక్షల్లో నష్టం వాటిల్లుతున్నట్లుగా సమాచారం. ఈ నేపథ్యంలో శనివారం కాంట్రాక్టర్లు, లోకల్ లారీ ఓనర్లతో పంచాయితీ నడిచినట్లు సమాచారం. కొయ్యూర్ పోలీస్ స్టేషన్ లో ఇరు వర్గాల మధ్య సయోక్తికై చర్చలు జరగ్గా న్యాయమైన రేటు కట్టించాల్సిందేనంటూ లోకల్ లారీల ఓనర్లు పట్టుబట్టినట్లుగా తెలుస్తోంది. ఇరువరి మధ్య సమస్యని భుజాన వేసుకున్న పోలిస్ శాఖ అధికారులు వారిని బజ్జగించే ప్రయత్నాలు చేస్తున్నట్లుగా ప్రచారం జరుగుతుంది.

కేసీఆర్ కు ఆహ్వానం

- బీఆర్ఎస్ అధినేతతో మంత్రి పొన్నం ప్రభాకర్ భేటీ..
- తెలంగాణతల్లి విగ్రహావిష్కరణ ఆహ్వాన పత్రిక అందజేత

అక్షరదర్బార్, హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈనెల 9వ తేదీన జరిగే.. తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ను రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆహ్వానించారు. ఎర్రవెల్లిలోని కేసీఆర్ నివాసానికి చేరుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్ బృందానికి మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు వంశిధర్ రావు తదితరులు సాదర స్వాగతం పలికారు. తన నివాసానికి వచ్చిన మంత్రి పొన్నం ప్రభాకర్కు లంచ్ ఆతిథ్యమిచ్చి కేసీఆర్ గౌరవించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సందర్భంగా ఢిల్లీ కేంద్రంగా జరిగిన ఉద్యమ జ్ఞాపకాలను ఇరువురు నేతలు నెమరు వేసుకున్నారు. అదేవిధంగా తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు రావాలని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతోపాటు కేంద్ర మంత్రి కిషన్రెడ్డిని కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ ఆహ్వానించారు. మంత్రి పొన్నం వెంట ప్రభుత్వ ప్రోటోకాల్ ప్రజా సంబంధాల సలహాదారుడు హర్కర వేణుగోపాల్, డిపార్ట్మెంట్ ఆఫ్ ప్రోటోకాల్ డైరెక్టర్ వెంకట్రావు తదితరులున్నారు.

పుట్ట మధు పరామర్శ..

అక్షర దర్బార్,కాటారం : కాటారం మండలంలో ఇటీవల మృతిచెందిన వారి కుటుంబాలను శనివారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శించారు. కాటారం మండలంలోని దుబ్బపల్లికి చెందిన మట్కారి శివదర్శన్, ధర్మసాగర్ గ్రామానికి చెందిన తోట వెంకటమ్మ, కొరవేని చిలుకమ్మ, ఒడిపిలవంచ గ్రామానికి చెందిన ఆరెళ్ల రుక్కమ్మ మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పరామర్శించి ఓదార్చారు. ఆయనవెంట కాటారం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జోడు శ్రీనివాస్, యూత్ అధ్యక్షుడు రామిళ్ల కిరణ్, నాయకులు కొండగొర్ల వెంకటస్వామి,బాసాని రవి,జిల్లెల్ల శంకర్,కొండపర్తి రవి,గాజుల విక్రమ్ ఉన్నారు.

సీసీఐ పత్తి కొనుగోళ్లలో దోపిడీని అరికట్టాలి

ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్

అక్షరదర్బార్, వరంగల్ : పత్తి కొనుగోళ్లలో అవకతవకలను అరికట్టి దోపిడీని నివారించాలని అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. శనివారం అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్) వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం వరంగల్ మార్కెట్ జేడీఎం, డీడియం, డిఎంఓ, ఏనుమాముల మార్కెట్ కార్యదర్శిలను కలిసి మెమోరాండం అందించారు. ఈ సందర్భంగా పెద్దారపు రమేష్ మాట్లాడుతూ పత్తికి మద్దతు ధర కల్పించి ఆదుకోవాల్సిన సిసిఐ అధికారులు అందుకు విరుద్ధంగా వ్యవహరించడం సరైంది కాదన్నారు. అధికార యంత్రాంగం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏఐకేఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్ రెడ్డి హంస రెడ్డి, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కుసుంబ బాబూరావు మహమ్మద్ ఇస్మాయిల్ ఏఐసిటియు జిల్లా కార్యదర్శి సుంచు జగదీశ్వర్ జిల్లా సహాయ కార్యదర్శి గోనే రామచందర్, జిల్లా నాయకులు ఐతమ్ నాగేష్, పరిమళ గోవర్ధన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

భూనిర్వాసితులకు పట్టాలు ఇస్తున్న మంత్రి శ్రీధర్ బాబు

ఓరుగల్లుపై ప్రత్యేక దృష్టి..

- ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు
- కాకతీయ మెగా టైక్స్‌టైల్ పార్క్ సందర్శన

అక్షరదర్బార్, వరంగల్ : కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ అభివృద్ధిపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సాధించారని, వారు ఆశించిన మేరకు త్వరితంగా అభివృద్ధి జరగాలని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అధికారులను ఆదేశించారు. శనివారం వరంగల్ జిల్లా గీసుకొండ మండలం శాయంపేటలో మెగా టెక్స్టైల్ పార్క్ ను వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి, కేఆర్ నాగరాజు, రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్ రావుల రాజేశ్వర రావు, టిజిఐఐసి చైర్పర్సన్స్ నిర్మల జగ్గారెడ్డి, కూడా చైర్మన్ వెంకటరామిరెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, కుడా వైస్ చైర్మన్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖేడే, డీఎఫ్ఓ అనుజ్ అగర్వాల్ తో కలిసి సందర్శించారు. కైటెక్స్, యంగ్ ఇండియా, గణేష కంపెనీల ద్వారా చేపడుతున్న కార్యకలాపాలను ఛాయాచిత్ర ప్రదర్శనలను పరిశీలించి ఆయా కంపెనీలకు సంబంధించిన మ్యాన్ పవర్, ఉత్పాదక వివరాలను అడిగి తెలుసుకున్నారు.

భూనిర్వాసితులకు డ్రా పద్ధతిలో పట్టాలు..

రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ లో భూ నిర్వాసిత లబ్ధిదారులకు డ్రా పద్ధతిన ఇండ్ల పట్టాలు అందించారు. పారదర్శకంగా డ్రా పద్దతిలో లే అవుట్ ప్లాట్లు కేటాయింపు జరిపారు. శాయంపేటలో కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ పైలాన్ వద్ద తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల కల్పన శాఖ ఆధ్వర్యంలో 2 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాన్ని, 863 ఆర్ఎన్ఆర్ లేఔట్ ప్లాట్ల లేఅవుట్ ను, 58 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించే వెటర్నరీ హాస్పిటల్ నిర్మాణ పనులకు, 10 కోట్ల రూపాయల వ్యయంతో ఎమ్మెస్సీమీ పార్క్ (మైక్రో మినీ స్మాల్ ఇండస్ట్రీస్) లో రోడ్లు, డ్రైన్లు, మంచినీటి సరఫరా తదితర అభివృద్ధి పనులు ప్రారంభించారు. సంగెం మండలం లోహిత నుండి గోపనపల్లి వరకు రూ.4 కోట్ల 80 లక్షల వ్యయంతో నిర్మించే బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు.

ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పరామర్శ..

అక్షర దర్బార్, తొర్రూరు: పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, 1వ వార్డు కౌన్సిలర్ భూసాని రాము, మున్సిపల్ శానిటరీ అధికారి కొమ్ము దేవేందర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స అనంతరం ఇంటికి రాగా, వారిని శనివారం పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి పరామర్శించి, మనోధైర్యాన్ని అందించారు.

పకడ్బందీ చేస్తున్నా..

ఆగని దందా!

- కార్డుదారుల నుంచి కొనుగోలు చేసి కమిషన్ కు అమ్మకాలు
- బ్లాక్ మార్కెటుకు తరలుతున్న రేషన్ బియ్యం
- సన్నబియ్యమైతే రేషన్ డీలర్లే అధిక రేటుకు విక్రయం
- రేషన్ దుకాణదారులపై నిఘా కరువు

అక్షర దర్బార్, కేసముద్రం : రేషన్ బియ్యం పక్కదారి పడుతుంది. కేసముద్రం మండల వ్యాప్తంగా రేషన్ డీలర్లు,దళారుల ఇష్టారాజ్యమైంది.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా రేషన్ బియ్యం పంపిణీ చేస్తుండగా అక్రమార్కుల దందాతో వ్యవస్థ నీరు గారుతుంది.కరోనాకాలం నుంచి రేషన్ బియ్యం పేదలకు ఉచితంగా పంపిణీ అవుతుంది రేషన్ కార్డుదారుల నుంచి దళారులు కిలోకి రూ. 10 నుంచి 12 రూపాయలకు కొనుగోలు చేసి నాలుగు నుంచి ఐదు రూపాయల కమిషన్కు బియ్యం వ్యాపారులు మిల్లర్లకు అమ్ముకుని దందా సాగిస్తున్నారని మండలంలో చర్చ జరుగుతుంది.కేసముద్రం మండలంలో కొందరు డీలర్లు తమ షాపుల వద్ద ఈ పాస్ విధానం బయోమెట్రిక్ పై కార్డుదారులు వేలిముద్రలు వేయగానే వారి వద్ద నుంచి నగదుకు బియ్యాన్ని కొనుగోలు చేసి వ్యాపారులకు కమిషన్ చూసుకొని అమ్ముకుంటున్నారని తెలుస్తోంది. కొన్ని గ్రామాల్లో అయితే రేషన్ డీలర్లు గోదాం నుంచి సన్నబియ్యాన్ని 10 నుంచి 15 క్వింటాళ్లు తెచ్చి క్వింటాల్ కు రూ.మూడు వేలకు పైనే విక్రయించి అక్రమంగా సొమ్ము చేసుకుంటున్నారు. రేషన్ బియ్యం అక్రమంగా ఇతర రాష్ట్రాలకు టన్నుల కొద్ది తరలిస్తున్నారని సమాచారం.గతంలో సైతం పోలీసుల దాడుల్లో అక్రమ రేషన్ బియ్యం పట్టుబడుతుండటం గమనార్హం. ఓవైపు దళారులు మరోవైపు డీలర్లు రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టిస్తుండగా పౌరసరఫరాల శాఖ అధికారులు మామూలుగా తీసుకుంటున్నారని ఆరోపణలు బావుటంగానే వినిపిస్తున్నాయి. మండలంలోని చాలామంది కార్డుదారులు బియ్యాన్ని తీసుకెళ్లడం లేదని తెలుస్తుంది. బియ్యం దొడ్డుగా ఉండటం ప్రధాన కారణం దీంతో అక్రమార్కులకు ఆస్కారం ఏర్పడుతుంది.బియ్యం రేషన్ దుకాణాల నుంచి రైస్ మిల్లులకు వ్యాపారులకు చేరుతున్నాయని మండలంలో గుసగుసలు వినిపిస్తున్నాయి. వ్యాపారులు రైస్ మిల్లులో పాలిష్ చేసి సన్న బియ్యం పేరిట విక్రయించడం ఇతర రాష్ట్రాలకు సరఫరా చేయడం జరుగుతుందని తెలుస్తుంది. ఈ విధానం రాజకీయ అండదండలు ఉన్న డీలర్లకు కాసులు కురిపిస్తుంది.

- రేషన్ దుకాణాలపై నిఘా కరువు..?

గతంలో లబ్ధిదారులు బియ్యం తీసుకోగానే వారి ఇల్ల వద్దకు డీలర్ల ప్రతినిధులు వెల్లి,కిలో సుమారు పది రూపాయల వరకు కొనుగోలు చేసేవారు.ఇప్పుడు దందా మారింది.రేషన్ దుకాణాల్లోనే లబ్ధిదారులతో వేలిముద్రలు తీసుకొని నగదు చెల్లిస్తున్నారు. బియ్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు అక్రమ వ్యాపారులకు తరలిస్తున్నారు.మండలంలో బియ్యం తీసుకెళ్లని వారి బియ్యాన్ని పక్కదారి పట్టిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.ప్రతినెల 28 నుంచి బియ్యం కోట స్పాట్లో నుంచి రేషన్ దుకాణాలకు సరఫరా అవుతాయి.దుకాణానికి బియ్యం చేరిన రోజు నుంచే నిగా పెట్టాల్సిన పౌరసరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి...

- బియ్యంకు బదులు నగదు.. త్వరలో కేంద్రం నిర్ణయం..?

కేంద్ర ప్రభుత్వం రేషన్ బియ్యానికి బదులుగా నగదు పంపిణీ చేయాలని యోచిస్తున్నట్లు సమాచారం. లబ్ధిదారులకు అందే సగానికి పైగా బియ్యం అక్రమంగా తరలిపోతుండటంతో ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు తెలుస్తుంది.తాము భరిస్తున్న సబ్సిడీ ఆర్థిక భారాన్ని నేరుగా లబ్ధిదారుల ఖాతాలకు జమ చేయాలని భావిస్తున్నట్లు సమాచారం.

చావు మీదకు తెచ్చిన పెళ్లి..

- రిటైర్డ్ బ్యాంక్ ఉద్యోగి హత్య కేసు చేధించిన పోలీసులు
- నిందితుడు జక్కుల శ్రీనివాసరావు అరెస్ట్
- నాలుగున్నర తులాల బంగారు ఆభరణాలు, సెల్ ఫోన్ స్వాధీనం
- వివరాలు వెల్లడించిన వరంగల్ ఏసీపీ నందిరాంనాయక్
- బంగారం, నగల కోసమే దారుణం

వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ నందిరాంనాయక్

అక్షరదర్బార్, వరంగల్ : రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన రిటైర్డ్ బ్యాంక్ ఉద్యోగి హత్య కేసును వరంగల్ పోలీసులు చేధించారు. నిందితుడు ములుగు జిల్లా మంగపేట మండలం కోమటిపల్లి గ్రామానికి చెందిన జక్కుల శ్రీనివాసరావును అరెస్ట్ చేశారు. నిందితుడి నుంచి సుమారు నాలుగున్నర తులాల విలువైన మూడు ఉంగరాలు, బ్రేస్‌లెట్, చైన్, సెల్‌ఫోన్‌తోపాటు హత్యకు ఉపయోగించిన రోకలిబండను స్వాధీనం చేసుకున్నారు. ఈమేరకు మట్టెవాడ ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపితో కలిసి వరంగల్ ఏసీపీ నందిరాం నాయక్ వివరాలు వెల్లడించారు. గతంలో ఓ యూట్యాబ్ చానల్‌లో విలేకరిగా పనిచేసిన నిందితుడు జక్కుల శ్రీనివాసరావు బ్లాక్ మెయిల్ చేయడం, పెళ్లి సంబంధాలు చూస్తానంటూ అందమైన అమ్మాయిల ఫొటోలు చూపి మభ్యపెట్టడం, తద్వారా నమ్మిన వాళ్లను హత్యచేసి ఒంటిపై ఉన్న డబ్బు, బంగారం ఎత్తుకెళ్లడం పనిగా పెట్టుకున్నాడు. రెవెన్యూ కాలనీలో కిరాయికి ఉంటూ మహిళతో సహజీవనం చేస్తున్నాడు. ఈక్రమంలోనే.. రెండు నెలల కింద సెల్‌ఫోన్ దొరకడంతో దాన్ని అప్పగించే క్రమంలో మృతుడు వెలిగేటి రాజమోహన్ పరిచయం అయ్యాడు.

ఫోన్ తో పరిచయం..

ఈక్రమంలోనే నిందితుడు శ్రీనివాసరావుతో మృతుడు రాజమోహన్ తన ఇద్దరు ఆడ పిల్లలు అని, ఒకరు అమెరికాలో, మరొకరు హైదరాబాద్‌లో ఉంటున్నారని, తన భార్య చనిపోయిందని, తాను ఒక్కడినే ఒంటరిగా ఉంటున్నానని, ఎవరైనా మహిళ ఉంటే వివాహం చేసుకుంటానని చెప్పాడు. ఇదే అదునుగా భావించిన నిందితుడు బిజినెస్ కోసం తనకు రూ. 5 లక్షలు అప్పుగా ఇవ్వాలని కొంతకాలంగా ఒత్తిడి చేస్తుండటంతో తన వద్ద లేవని రాజమోహన్ తెలిపాడు. ఈక్రమంలోనే ఎలాగైనా ఒంటిపై ఉన్న బంగారమైనా అపహరించాలన్న దుర్బుద్ధితో రాజమోహన్ హత్యకు పథకం రచించాడు నిందితుడు శ్రీనివాసరావు. ఈనెల 2న పార్టీ చేసుకుందామని నమ్మించి రాజమోహన్ ను రాత్రి 9:30 గంటల సమయంలో ఇంటికి పిలిపించి ఫుల్ గా మద్యం తాగించాడు. మైకంలో ఉన్న రాజమోహన్ తలపై విచక్షణరహితంగా రోకలిబండతో దాడి చేశాడు. ఒంటిపై ఉన్న బంగారు బ్రేస్‌లెట్, చైన్, మూడు ఉంగరాలు స్వాధీనం చేసుకున్నాడు. తాళ్లు, గొలుసులతో బంధించి నోట్లో గుడ్డలు కుక్కి గొంతును టవల్‌తో బిగించి హత్య చేశాడు. కారు వెనుక సీటులో గోనెసంచిలో కుక్కి తన ఇంటి నుంచి వడ్డేపల్లి, కేయూసీ, డబ్బాల మీదుగా రెడ్డికాలనీలోని చెరువు వద్దకు చేరుకున్నాడు. జనసంచారం ఉండడంతో వెనుదిరిగి పెద్దమ్మగడ్డ మీదుగా రంగంపేటకు సమీపంలోకి చేరుకున్నాడు. అక్కడ ఎవరూ లేకపోవడంతో కారులోనే మృతదేహం ఉంచి దిగి వెళ్లిపోయాడు. కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పోలీసులు నాలుగు బృందాలుగా ఏర్పడి నిందితుడి కోసం గాలించారు. 1000 సీసీ కెమెరాలను పరిశీలించి ఎట్టకేలకు హంతకుడిని పట్టుకున్నారు.